క్లుప్తంగా

వైఎస్సార్ బీమా తక్షణసాయం అందజేత

ఆమదాలవలస రూరల్: మండలంలో పొన్నాం పేట గ్రామానికి చెందిన కోనారి దాలయ్య అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. వైఎస్సార్ బీమా కింద రూ.10 వేల తక్షణ సాయాన్ని దాలయ్య భార్య లక్ష్మీకుమారికి సర్పంచ్ చల్లా సింహాచలం అందజేశారు.

యువత క్రీడల్లో రాణించాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: యువత క్రీడల్లో రాణించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. బడ్డుమర్రి పంచాయతీ పరిధిలోని రాజన్నపేట గిరిజన గ్రామ వద్ద ఉన్న క్రీడా మైదానంలో గిరిజన యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు సూర్యం, రంజిత్, శ్రీధర్, మన్మధరావు, యువకులు పాల్గొన్నారు.

విశాఖ వెళ్లి పింఛన్ అందజేత



పింఛన్ అందజేస్తున్న వలంటీర్ ఢిల్లీకుమారి

నరసన్నపేట: మండలంలోని జగ్గునాయుడుపేటకు చెందిన బూరల్ల త్రినాథ్ గతకొద్ది నెలలుగా విశాఖపట్నంలోని ఎంవీపీలో గల మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామ వలంటీర్ పి.ఢిల్లీకుమారి బుధవారం విశాఖ వెళ్లి త్రినాథ్‌కు వృద్ధాప్య పింఛన్ అందజేశారు.

పరామర్శ..

నరసన్నపేట: మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు రమణ సాహు కుటుంబానికి ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పరామర్శించారు. సాహు తండ్రి సూర్యనారాయణ అనారోగ్యంతో బుధవారం ఉదయం మృతి చెందారు. మృతదేహానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. సూర్యనారాయణ భార్య రామలక్ష్మి, కుమారులు గణేష్, సంతోష్, కుమార్తెలు హైమావతి, రేణుకలను ఓదార్చి ధైర్యం చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పొన్నాన దాలినాయుడు, పి.సాయి ప్రసాద్ ఉన్నారు.

పాతపట్నం: స్థానిక పెద్దదేవాంగుల వీధికి చెందిన బోడ లక్ష్మణరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి బుధవారం లక్ష్మణరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు. సారవకోట మండలం చిన్నగుజ్జివాడకు చెందిన కొండాల దేవేందరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఏఎంసీ చైర్మన్ కొండాల అర్జునుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, ఆలయ చైర్మన్ ఈశ్వరరావు, కార్యదర్శి గొకవలస రాము, నేతాజీ పాల్గొన్నారు.

హిరమండలం: ధనుపురంలోని గులివిందల రామారావు, పల్లి జీవరత్నం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆయా కటుంబాలను ఎమ్మెల్యే రెడ్డిశాంతి పరామర్శించారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్‌సీపీ నాయకులు రెడ్డి జగదీష్, ఢిల్లీశ్వరరావు, అంగూరు భాస్కరరావు, ఎస్.ప్రదీప్, ప్రమీల ఉన్నారు.

స్పీకర్ చొరవతో ప్రత్యేక రైళ్లు

ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస (శ్రీకాకుళం రోడ్డు) రైల్వేస్టేషన్‌లో పలు రైళ్ల నిలుపుదలకు శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం చేసిన కృషి ఫలించిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. ఆమదాలవలసలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా వాసుల సౌకర్యార్థం సంక్రాంతి పండగ రద్దీ దృష్ట్యా ఆమదాలవలసకు పలు రైళ్లు అదనంగా కేటాయించాలని స్పీకర్ రైల్వే శాఖకు వినతులు పంపడంతో రైల్వేశాఖ స్పందించిందని చెప్పారు. జనవరి 8, 9 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి బరంపురం వరకు, 9,16 తేదీల్లో బరంపురం నుంచి సికింద్రాబాద్‌కు, జనవరి 12, 19, 26 తేదీల్లో శ్రీకాకుళం రోడ్డు నుంచి వికారాబాద్ వరకు, 13, 20, 27 తేదీల్లో వికారాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు రైళ్లను అదనంగా కేటాయించినట్లు వివరించారు. ఈ రైళ్ల వల్ల రైల్వేశాఖకు ఆదాయం మెరుగుపడితే పూర్తిస్థాయిలో హాల్ట్‌లు మంజూరు చేస్తారని చెప్పారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, సచివాలయాల మండల కన్వీనర్ బొడ్డేపల్లి నిరంజన్, పార్టీ నాయకులు తమ్మినేని వేణు, మానుకొండ వెంకటరమణ, ఎన్ని రామచంద్రరావు పాల్గొన్నారు.

దుస్తులు అందజేత



చీరలు పంపిణీ చేస్తున్న అప్పన్న

పాతపట్నం: మండల కేంద్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పాతపట్నానికి చెందిన రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి రౌతు అప్పన్న ఆధ్వర్యంలో బుధవారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతిని పురస్కరించుకుని కార్మికులకు చీరలను పంపిణీ చేశామన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 'ఆడుదాం–ఆంధ్రా' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సచివాలయ స్థాయిలో పోటీలను దిగ్విజయంగా పూర్తి చేసింది. ఇక్కడ ప్రతిభ చూపించిన వారితో మండల స్థాయి పోటీలను బుధవారం నుంచి ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై పోటీలను ఉత్సాహభరిత వాతావరణంలో ఆరంభించి ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఆమదాలవలస రూరల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు



జలుమూరు: కేజీబీవీలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



సారవకోట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కబడ్డీ పోటీల్లో పాల్గొన్న యువత



నరసన్నపేట: ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



బూర్జ: మండల కేంద్రంలోని జెడ్పీహైస్కూల్‌లో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ కర్నేన దీప



సరుబుజ్జిలి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు



మెళియాపుట్టి: చాపరలో వాలీబాల్ క్రీడాకారులతో ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పొందూరు: కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు



కొత్తూరు: ఒండ్రుజోలలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ సవర సావిత్రి

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

- ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

జలుమూరు: నాడు–నేడు ద్వారా రూ.లక్షలు కోట్లు ఖర్చు చేసి విద్యా వ్యవస్థలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వాన గోపి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. వ్యవసాయ, పశుసంవర్ధక, ఉపాధి, వంశధార, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖలపై చర్చించారు. సమావేశానికి గైర్హాజరైన ఆయా శాఖల అధికారులకు నోటీసులు ఇవ్వాలని ఎంపీడీఓకు ఎంపీపీ సూచించారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైస్ ఎంపీపీలు తంగి మురళీకృష్ణ, డోల నాగరత్నం, మండల సలహాదారుడు పైడి విఠల్‌రావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఏఓ సురేష్ పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని పెద్దలోగిడిలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని బుధవారం ప్రారంభించారు. సచివాలయాల ద్వారా గ్రామాల్లోనే అన్ని రకాల సేవలు అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే చెందిందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయన్నారు. ఎంపీపీ దొర సావిత్రమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఎం.శ్యామ్‌సుందరరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ప్రదీప్, మండల గ్రామ సచివాలయ కన్వీనర్ సూర్యం, ఎంపీటీసీ డి.జోగారావు, సర్పంచ్ డి.చిన్నారావు, బి.నారాయణమూర్తి, పార్టీ నాయకులు ఎద్దు శాంతయ్య, జె.హరి, ఫల్గుణరావు, బైపోతు అప్పలరాజు, గేదెల సూర్యం, జగన్, దొర పార్వతీశం, పనుకు మోహన్, తూలుగు ప్రవీణ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ



ప్రేమసాయి వృద్ధాశ్రమంలో దుస్తులు, దుప్పట్లు అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు

హిరమండలం: పెద్దకోరాడలోని ప్రేమసాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు, కొత్తూరు మండలం ఇరపాడులోని అనురాగ నిలయలంలోని వాసులకు శ్రీకాకుళం పట్టణానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు వస్త్రాలు, దుప్పట్లు బుధవారం పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధి వై.వి.రమణ మాట్లాడుతూ గత మూడేళ్లుగా సంక్రాంతిని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. బొత్స అప్పలస్వామి మాస్టార్ జ్ఞాపకార్థం దాడిశెట్టి హేమలత రూ.20 వేలు విలువ చేసే కిరాణా, కాస్మోటిక్స్ వస్తువులు అందించారు. సంస్థ సభ్యులు పాలకొండ రమణ, కవిటి విజయలక్ష్మి, కోరాడ సోమేశ్వరరావు, అమ్మాజీ, బసవ కృష్ణ, అమృత, ఆశ్రమ కోఆర్డినేటర్ సాయిబాబా, సభ్యులు గోవిందశర్మ, చంటి మాస్టర్, మేనేజర్ జయరామ్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయానికి పెద్దపీట

పాతపట్నం: అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్‌ను వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 19న విజయవాడలో అంబేడ్కర్ విగ్రహాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కస్తాన్నారన్నారు. మెళియాపుట్టి జెడ్పీటీసీ గూడ ఎండయ్య, కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్‌పేట మండలాల పీఏసీఎస్ అధ్యక్షులు సూర్యనారాయణ, సురేష్, కృష్ణారావు, ఎనుగుతల సూర్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

పాతపట్నం సీఐగా సాయి



పాతపట్నం: పాతపట్నం సీఐగా నల్లి సాయి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్నం సిటీ రెంజ్ సీఐగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన సీఐ ఎం.వినోద్‌బాబు అనకాపల్లి జిల్లా కశింకోట సీఐగా బదిలీపై వెళ్లారు. సీఐకు పాతపట్నం, మెళియాపుట్టి ఎస్‌ఐలు మహమ్మద్ యాసిన్, రాజేష్, పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

తప్పులు సరిచేసుకోవాలి

కొత్తూరు: భూములు రీ సర్వే చేసిన గ్రామాల్లో తప్పులు దొర్లితే సరిచేసేందుకు రెండు వారాల్లో తహసీల్దార్‌కు భూమి యజమానులు దరఖాస్తులు చేసుకోవాలని టెక్కలి సబ్ కలెక్టర్ నరూల్ కమర్ తెలిపారు. కురిగాంలో రీసర్వేపై బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే తప్పులు సరిచేయడం జరుగుతుందన్నారు. రీసర్వే ఉప తహసీల్దార్ అనంతరావు, ఆర్ఐ గిరీష్ కుమార్, వీర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

కొత్తూరు: కలిగాంలో ఈవీఎంల్లో ఓటు ఎలా వేయాలన్న అంశంపై పాతపట్నం నియోజకవర్గం నోడల్ అధికారి లిల్లీరాణి బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులు, వృద్ధులు ఓటు ఎలా వేయాలన్నది వివరించారు. తహసీల్దార్ చక్రవర్తి, వీఆర్వో నారాయణరావు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ

పాతపట్నం: రాజన్నపేట గిరిజన గ్రామంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి బుధవారం పింఛన్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులతో కలిసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సచివాలయ మండల కన్వీనర్ వై.సూర్యం, పీఏసీఎస్ డైరెక్టర్ పడాల రంజిత్, మన్మధరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి: ప్రజాసంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌హన్‌రెడ్డి అగ్రస్థానం వేస్తున్నారని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యానారాయణ తెలిపారు. కొత్తగా మంజూరైన పింఛన్లను పురుషోత్తపురం గ్రామ సచివాలయంలో బుధవారం పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ పైడి నర్సింహాప్పారావు, వీఆర్వో కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

ఆమదాలవలస: సొట్టవానిపేట 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఈఈ ఎస్.భయ్యన్నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సొట్టవానిపేట, టి.జి.ఆర్.నగర్, ఎఫ్‌సీఐ, భైరవానిపేట, శిలగాం సింగివలస, చల్లవాని పేట, కనిపేట, సీపాన చంద్రయ్యపేట, వంజంగి, గట్టుముడుపేట, దూసి, దూసి కాలనీ, మెట్టక్కివలస ప్రాంతాలకు విద్యుత్ నిలిపివేస్తామన్నారు.

నేడు కరకవలసలో గడపగడపకు మన ప్రభుత్వం

జలుమూరు: కరకవలస పంచాయతీలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ వాన గోపి బుధవారం ఒక ప్రకటలో తెలిపారు. శ్రీముఖలింగంలో రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్లను ప్రారంభిస్తారన్నారు.

గడపగడపలో సంతోషం

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



నరసన్నపేట: సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



ఆమదాలవలస రూరల్: ఫీర్‌సాహెబ్‌పేటలో వృద్ధుడితో మాట్లాడుతున్న తమ్మినేని చిరంజీవినాగ్

నరసన్నపేట: అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కంబకాయలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామన్నారు. ఇటువంటి ప్రభుత్వం మళ్లీ, మళ్లీ అధికారంలో ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. టీడీపీ, జనసేన నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ సభ్యురాలు చింతు అన్నపూర్ణ, కంబకాయ సర్పంచ్ పాగోటి కుసుమకుమారి, ఎంపీటీసీ సభ్యురాలు పాగోటి గౌతమి, పీఏసీఎస్ అధ్యక్షుడు పొన్నాన దాలినాయుడు, పార్టీ నాయకులు సురంగి నర్సింగరావు, పుట్టా ఆదిలక్ష్మి, దుల్ల రమణ, రావాడ రామారావు, బొబ్బాది ఈశ్వరరావు, పాగోటి ప్రభాకర్, పాగోటి కృష్ణ, బైరి కాళిదాస్, తంగి అప్పారావు, వెలమల శ్రీనివాస్, అల్లు అప్పలనాయుడు, పాగోటి విష్ణు వర్ధన్, పాగోటి దాలినాయుడు, వీఆర్వోలు రేవతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

ఆమదాలవలస రూరల్: పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థతో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలో కలివరం గ్రామ పంచాయతీ పరిధిలోని ఫీర్‌సాహెబ్‌పేట, ముద్దాడపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించి లబ్ధిదారులకు కరపత్రాలను అందజేశారు. సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే జమ చేయడం వల్ల ఎక్కడా దళారీ వ్యవస్థ లేదని, ప్రజలు ఆనందంతో ఉంటున్నారని గుర్తుచేశారు. పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, సచివాలయాల మండల కో ఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్, పార్టీ నాయకులు గురుగుబెల్లి గిరి, చిగురుపల్లి దశరథ, ఎన్ని రామచంద్రరావు, తమ్మినేని వేణు, మానుకొండ వెంకటరమణ, ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్, వెలుగు ఏపీఎం కూర్మారావు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.